# ఓకపెళ్ళి వెనుక...

- మజుందార్



"మాంగల్యం తంతునానేన భవతు .." పురోహితుడు బిగ్గరగా చదువుతున్న మంత్రాలు సరిగా వినపడటం మానేసాయి పీటలమీద కూర్చున్న విశాలకు ఆ మంత్రాల అర్థం ఎవరికీ తెలియకపోయినా వాటివెనుక ఎంత బాధ వుందో ఎన్ని కష్టాలున్నాయో, ఎంత కన్నీరుందో, వయసు ఉడుగుతున్న తల్లిదండ్రులు ఏం పోగొట్టుకుంటున్నారో తనకు బాగా తెలుసు. అందరూ ఆనందంగా వున్నారు. పెళ్ళిపందిరంతా ఎంత్తో సందడిగావుంది. తన తల్లిదండ్రులు కూడా ఆనందంగానే వున్నారు. కాని తనే లేదు. ఉండలేదు. మనసు గతంలోకి ప్రస్తుతంలోకి జారుతున్నది.

* * *

"ఇవాళ నిన్ను చూడటానికి పెళ్ళివారొస్తున్నారమ్మా! ఏమేవ్ సాయంత్రం నాలుగింటికల్లా దీన్ని తయారు చెయ్".

"బావుంటాడా నాన్నా అతను?"

"ఆ అబ్బాయికేమమ్మా. కొత్తమెల్లుడనేగనీ దివ్యంగా వుంటాడు".

"భర్త ఎలావుంటే మాత్రం ఏమే? వీడి మరీవిడ్డూరం!" తల్లికి అన్నీ విడ్డూరంగానే వుంటాయి.

ఆసాయంత్రం అయిదింటికి వచ్చారు వంతలో పిల్లమగవాడికి.

"ఏమండి. పిల్ల నచ్చినట్లేనా?"

"పెళ్ళి వ్రాస్తామండి..."

అవును, వాళ్ళదయాభిక్షమీద ఆధారపడ్డవాళ్ళం. పెళ్ళి వ్రాయగలరు. మొఖానా చెప్పగలరు.

కాని తన అభిప్రాయం — ఎవరికీ అక్కర్లేదు.

* *

"ఏం బావగారూ! కట్నం సరిపోయిందా . చూసుకున్నారా? తండ్రిగాం తడి.

"దానికేముందిలెండి... మనం పరాయి వాళ్ళమా?" మామగారి లౌక్యం

ఒకరూపాయి తక్కువయితే కొడుకుని అవలీలగా పీటలమీద నుంచి తీసుకు వెళ్ళగలడా సమర్థుడు.

ఈదేశంలో, ముఖ్యంగా యీ ఆంధ్ర దేశంలో యిదే దౌర్భాగ్యం ఆడపిల్లల్ని వదిలించుకోవాలి. లేకపోతే యింకేమయినా వుందా? ఈలోకం అత్యంత శ్రద్ధ చూపెట్టదు మరి తీర్చలేకపోయినా? ఆ డబ్బు... ఆకట్నం నాకిస్తే హాయిగా చదువుకుని అమ్మను నాన్నను పోషించు కోలేదా?" మనసులో అనుకుంది విశాల. జరిగింది గుర్తు తెచ్చుకుంటూ!

* *

"ఇంతకూ ఎంత యిస్తామంటారు?" "అయిదివ్వగలరా?"

"బాబూ మూడుకన్న ఎక్కువివ్వలేము..."

"కనీసం నాలుగయినా చేసుకోబోతే లాభంలేదండి. అవతల టోలెడు సంబంధాలు."

"సరే మీదయ! నాలుగుకన్న ఎక్కువివ్వలేము. నా సర్వస్వం ధారవోసి యిది చేస్తున్నాను. మరిఖాయమేనా?"

"సరే! ఖాయం మరి ఆడబడుచుల కట్నాలు. వెండిబిందె పట్టుగుడ్డలు..."

"అవన్నీనా బాబుగారూ?" "సరె లెండి... అలాగే .. మరి తాంబూలాలు పుచ్చుకుందామా?"

గొడ్డుదో, పూర్వకాలంలో బానిస దోలాగా బేరంకుదిరిపోయింది. ఇక చట్టరీత్యా వ్యభిచరించటమే ఆలశ్యం!

* *

విశాలకు తెలుసు ఆనాలుగువేలు డబ్బు -వాళ్ళకట్నాలు కానుకలు ఎలాతెచ్చారో- తనను పెళ్ళిచేసి తల్లితండ్రీ పెద్దతనంలో తలదాచుకునేందుకు ఒక చూరుకూడ లేకుండా చేసుకున్నారనీ తెలుసు.

"ఆఁ చదివింపులు ఏమయినావుంటే

త్వరగా కానివ్వండి. టయిమవుతున్నది.'

"కాదు, టయిమయిపోయింది. తన అభిప్రాయాలు, భావాలు వ్యక్తపరిచేందుకు కొన్ని నిముషాలముందే టయిమయిపోయింది'' గతంలోకి చూస్తు అనుకున్నది.

* *

"ఏమండీ వియ్యంకుడుగారు! ఇది మర్యాదేనా - విడిదికి టూత్‌పేస్టు పంపించలేదు. కొత్త సబ్బులులేవు. భోజనాలకు ఎప్పుడు లేవమంటారు? ప్రొద్దుటి వెధవ ఉప్మాతో ఎంతసేపుండమంటారు?"

కొత్తగా కాబోయే మామగారు అంటున్న మాటలు వినబడుతున్నాయి తనకు తెలుసు — నాటిన్నిటిని సమకూర్చి తల్లిదండ్రీ ఎంతకాలం పస్తుంటారో... ఎంతకాలం పడుతుందో అప్పుతీర్చటానికి?

మగపెళ్ళి వారమంటూ కృత్రిమమయిన ఆధిక్యత ఫీలవుతూ ప్రవర్తిస్తున్న వాళ్ళను చూస్తే అసహ్యం వేస్తున్నది. కాని ఏం చేయగలదు తను?

* *

"అల్లుడు అలుక పానుపు ఎక్కాడండోయ్!"

"ఆహా... ఏవోయ్ ఏం కావాలేమిటి?"

"........"

"చెప్పవయ్యా సిగ్గుపడకు..."

"చెప్పరా, ఎండాకాలం... మంచి ర్యాలీఫాన్ కావాలని... యిస్తామన్నారుగా!" మామగారి గొంతులో వెకిలిలౌక్యం తొంగిచూస్తున్నది.

తననే అడిగుంటే ఒక జతగాజులు అడిగివుండేది... అవీ తనభర్తచేతికి తొడగటానికి.

* *

"ఏం బాబూ! కాపురానికి ఎప్పుడు తీసుకెళ్తావ్?"

"తీసుకెళ్ళాలెండి నాకుమాత్రం వంట చేసిపెట్టే వారెవరున్నారు?" అంటూ యిష్టంలేకపోయినా తనకంచంలో ఎంగిలి వేసి వెకిలిగా నవ్వుతున్న భర్తవైపు చురుగ్గా చూసింది. అందరూ నవ్వుతున్నారు ఆ అనాగరిక చేష్టకు.

"అన్నట్లు గుడ్డలు పెడుతున్నారులా వుంది మళ్ళ! కాటన్ కట్టడం మానేసానండోయ్..."

* * *

స్టేషన్‌లో రైలు ఎక్కబోతుంటే మేరీ కనపడింది ఒకతనితో.

"విశాలా.."

"మేరీ!"

"నన్ను పిలవలేదు పెళ్ళికి, ప్రక్కనొచ్చి కూర్చుంటావని భయమా?"

"నాక్కాదు, మా వాళ్ళకు, మా బ్రాహ్మణీకం మంటకలవదూ!"

"ఎక్కడకు, హనీమూన్ కా?"

"కాదు... కాపురానికి"

"......"

"అదినరేగాని మేరీ! మీరెక్కడకు? అత నెవరు?

"సారీ విశాలా చెప్పనేలేదుగదూ!" మా వారు జాన్.. యివాళే మార్నింగ్ చర్చిలో మ్యారేజీ, రిసెప్షన్ అయ్యాయి. హానీమూన్‌కు అరకువాలీ."

"చాలా సంతోషం మేరీ!"

"చదువుకునే రోజుల్లో కట్నం అడిగే వాడిని చేసుకోననే దానివి. నిలబెట్టుకు న్నావా మాట మరి?"

"మేరీ! అది కల.. యిది జీవితం.. కట్నం ఎంతో తెలుసా మూడుజీవితాలు. మానాన్న.. మాఅమ్మ.. నా.." మిగతా మాటలు రైలువేసిన కూతలో కలిసిపోయి మేరీకి వినపడలేదు. □

ఫోన్ నెం. 22011

మీరు బాగా అలసిపోయారా ?

మీ మనసుకు ఉత్సాహం, ఉత్తేజం కావాలా ?

అయితే ఒకసారి విచ్చేయండి

ఊహల గుర్రాలపై స్వారీ చేయండి

సెంట్రల్ బార్ & రెస్టారెంట్

స్టేషన్‌రోడ్ క్రాస్

జిన్నాటవర్ వద్ద

గుంటూరు-1